# ఒక్క ఉపఎన్నిక కోసం పోలీసు వ్యవస్థనే పాడు చేయాలా?

నెత్తుటి మరకల మాలిన్యంతో మొదలైంది పెనుకొండ ఉప ఎన్నిక. రక్తపాతం పెనుకొండకు కొత్త కాదు. రెండుతరాలుగా కత్తులతో నరుక్కుంటూ, బాంబులతో శరీరాలను ఛిద్రం చేసుకుంటూ, తుపాకులతో వళ్లు తూట్లు పొడుచుకుంటూ - అదే రాజకీయం అని మురిసిపోయే హింసావాదుల స్థావరం అది. అక్కడ నెత్తురు మడుగులు కట్టుకుంటే విచిత్రం కానీ; శవాలు పోగులు పడడంలో వింత ఏమీ లేదు. అయితే ఈసారి స్పెషల్ ఎఫెక్ట్ వలె పోలీసులు తమ వంతు పాత్ర పోషించి శవాలను పోగు చేశారు. ఒకరు కాదు ఇద్దరు కాదు; ఏడు నిండు ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసి పోయాయి - నామినేషన్ రోజు. అందులో ఒక పోలీసు ఎఎస్ఐ కూడా వున్నారు. పరిటాల రవి సతీమణి సునీత నామినేషన్ ఉత్సవానికి హాజరైన వేలాది జనాన్ని అదుపు చేయలేక తుపాకులు ఎక్కుపెట్టారు పోలీసులు. తాము కాల్పులు జరపకుంటే ఆర్‌డిఓ కార్యాలయం రాళ్ల కుప్ప వలె మారిపోయి వుండేదని; పోలీసుల ప్రాణాలు ప్రమాదంలో పడేవని పోలీసు అధికారుల వాదన; అయితే - ప్రశాంతంగా నామినేషన్‌కు వస్తుండిన తమ అనుచరులపై అక్రమంగా దౌర్జన్యానికి పాల్పడి, బూతులు తిట్టి, గిల్లి కజ్జా పెట్టుకుని రెచ్చగొట్టారని; ఉద్రిక్తులైన జనాన్ని లాఠీఛార్జి, భాష్పవాయు గోళాలతో నియంత్రించవలసింది పోయి, ఏకంగా కాల్పులకు దిగారని తెలుగుదేశం నేతల ఫిర్యాదు.

టివి ఛానళ్లలో ఆ దృశ్యాలు చూస్తున్న వారికి మాత్రం వళ్లు కంపరమెత్తింది. ఇటు జనం, అటు పోలీసులు కూడా తమ పరిధులు అతిక్రమించారన్నది వాస్తవం. రచ్చకు మొదటి ప్రేరణ ఎక్కడో, ఎవరో మనకు తెలియదు. కానీ గొడవ మొదలైన తర్వాత మాత్రం పోలీసులు శ్రుతిమించి ప్రవర్తించారని టివిలు చూసే వారికెవరికైనా అర్థమైపోతుంది. ఆర్డీఓ ఆఫీసు కిటికీల నుంచి, మిద్దె మీద నుంచి వందలాది రౌండ్లు కాల్పులు జరిపారు పోలీసులు. జనం అదుపు తప్పడం, పోలీసులు కాల్పులు జరపడం మనకు కొత్తకాదు. రాష్ట్రంలో, దేశంలో కొన్ని వందల సార్లు చూశాము అటువంటివి. అయితే ఎక్కడ కూడా పోలీసులు నేరుగా మనుషులకు గురిపెట్టి కాలవడం మాత్రం కడుపు మండించే విషయం. పోలీసు కాల్పులకు ఎన్నో మార్గదర్శక సూత్రాలున్నాయి; సుప్రీం కోర్టు తీర్పులున్నాయి; మానవ హక్కుల సంఘాల నివేదికలున్నాయి. ఆందోళనకారులను అదుపు చేయవలసి వచ్చినప్పుడు నడుము క్రింది భాగంలో మాత్రమే తూటాలు తగిలేటట్లు కాలవాలన్నది కనీస స్థాయి నిర్దేశం. కాల్పులకు ముందుగా గాలిలోకి తూటాలు పేల్చడం, భాష్ప వాయువు గోళాలు ప్రయోగించడం తప్పనిసరి. ఇక్కడ ఆ రెండూ జరగలేదు. పైపెచ్చు టివి కెమెరాలు తమను చూస్తున్నాయన్న వాస్తవం తెలిసి కూడా నిర్భయంగా మేడపై నుంచి కాల్పులు జరిపారు. అందువల్లనే అంత మంది చనిపోయారు; అంతకు పది రెట్ల మంది గాయపడ్డారు.

**పోలీసు కాల్పులకు ఎన్నో మార్గదర్శక సూత్రాలున్నాయి. ఆందోళనకారులను అదుపు చేయవలసి వచ్చినప్పుడు నడుము క్రింది భాగంలో మాత్రమే తూటాలు తగిలేటట్లు కాలవాలన్నది కనీస స్థాయి నిర్దేశం. కాని పెనుకొండలో దీన్ని పాటించలేదు.**

ఎందుకింత హింసాయుతంగా ప్రవర్తించింది పోలీసు? అనంతపురం ఐజి మీనా, ఎస్పీ ప్రవీణ్‌కుమార్‌లపై మొదటి నుంచి తెలుగుదేశం వాదులకు నమ్మకం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పరిటాల రవి అనుచరులను వరసబెట్టి నరికి చంపడానికి వీరిద్దరిచ్చిన ప్రోత్సాహమే కారణమని వారి అనుమానం. ఆ తర్వాత పరిటాల రవిని హతం చేయడంలో కూడా ఐజి మీనా హస్తం వుందని వారి నమ్మకం. తెలుగుదేశం మీద ద్వేషం పెంచుకున్న మీనా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సందర్భాన్ని ఈ హింసాకాండకు వాడుకుంటున్నారని వారు పలుమార్లు ఆరోపించారు. ఆ ఆరోపణల ప్రభావం ప్రతి తెలుగుదేశం కార్యకర్త పైన, పరిటాల రవి అభిమాని పైనా వుంది. పోలీసులను చూస్తేనే మండి పడుతున్నారు వారు. తమను చంపడానికి వచ్చే యమ దూతల్లాగా భావిస్తున్నారు. పోలీసు వ్యవస్థ మీద అపనమ్మకం కల్గితే ఎంతటి అనర్థాలు సంభవిస్తాయో చెప్పడానికి పెనుకొండ దుర్ఘటనే ఉదాహరణ. వారిలో ఆ కలవరం వుందన్న సంగతి పోలీసులకు తెలుసు. వారు వేల సంఖ్యలో నామినేషన్‌కు వస్తున్నారన్న విషయమూ వారికి తెలుసు. అన్నీ తెలిసిన వారు సరైన భద్రతా చర్యలు తీసుకుని వుండాలి. చాలీచాలని సిబ్బందితో అక్కడ వుండబట్టి, పోలీసులు వీధి రౌడీల వలె తుపాకులకు వాడవలసి వచ్చింది.

ఈ దుర్ఘటన తర్వాత కూడా తెలుగుదేశం కార్యకర్తలపై పోలీసు దాడులు జరుగుతున్నాయి. ఐజి మీనా పనికట్టుకుని ఆస్పత్రికి వెళ్లి, కాల్పులలో గాయపడిన వారిని బూతులు తిట్టి వచ్చినట్లు పత్రికలన్నీ వ్రాశాయి. మీకెందుకు రాజకీయాలు అని దబాయించారట ఆయన. రాజకీయాలు ఎవరికి వుండాలో, ఎవరికి వుండకూడదో పోలీసులు నిర్ణయించే పరిస్థితి వస్తే ఇక ఈ రాష్ట్రాన్ని దేముడు కూడా బాగు చేయలేడు. పరిటాల రవి అనుచరుడు ఒకరిని ధర్మవరంలో పట్టుకుని, నడివీధిలో గుండు గీయించి, జనం చూస్తుండగా దేహశుద్ధి చేసి, ఊరేగించారట పోలీసులు. ఇటువంటి అకృత్యాలు ఆ జిల్లాలో పోలీసుల పట్ల రాజకీయ కార్యకర్తలలో ద్వేషాన్ని మరింత పెంచుతున్నాయి. ఇది చాలదన్నట్లు పంచాయతీ రాజ్ మంత్రి జెసి దివాకర్‌రెడ్డి గ్రామ గ్రామానికి వెళ్లి, పరిటాల రవి అనుచరులను, తెలుగుదేశం నేతలను బెదిరిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాంగ్రెస్‌లో చేరి తమకు పని చేయాలి; లేకుంటే ఊరు వదలి వెళ్లిపోవాలి అని బెదిరిస్తున్నారట ఆయన. మాట వినని వారిపై మంత్రి సమక్షంలోనే పోలీసులు చేయి చేసుకుంటున్నారట. తప్పుడు కేసులు పెట్టి హింసిస్తున్నారట.

తరువాయి 11వ పేజీలో



# ప్రథమ సంవత్సరంలో ప్రగతి పథం





కీ॥శే॥ మాగుంట సుబ్బరామిరెడ్డి గారు
మాజీ ఎం.పి.., ఒంగోలు



శ్రీమతి సోనియాగాంధీ గారు,
ఎ.ఐ.సి.సి. అధ్యక్షురాలు

ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి బాటలో పయనింపజేస్తున్న హరితాంధ్రప్రదేశ్ సృష్టికర్త,
రైతు బాంధవుడు, పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి
ముఖ్యమంత్రి **డా॥ శ్రీ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి** గారికి
ఇవే మా హృదయపూర్వక ప్రథమ సంవత్సర శుభాకాంక్షలు.


## కావలి నియోజకవర్గంలో ప్రథమ సంవత్సరం సాధించిన ఘనవిజయాలు

- నీటిపారుదల శాఖలో కావలి, జలదంకి, కలిగిరి, దగదర్తి మండలాలలోని వివిధ గ్రామాల్లో చెరువుల మరమ్మత్తులు, పూడికతీత, కాలువలు, నిర్మాణముల కొరకు రూ.54.92 లక్షలతో అభివృద్ధి.
- కరువు నిధులు రూ॥60 లక్షలతో కావలి, జలదంకి, కలిగిరి, దగదర్తి మండలాలలోని తూముల రిపేరు, సప్లై ఛానెళ్ల పునః నిర్మాణము, కాలువల మరమ్మత్తులు అభివృద్ధి.
- పంచాయతీ రాజ్ శాఖలో కావలి, జలదంకి, కలిగిరి, దగదర్తి మండలాలలోని గ్రామాలలో రోడ్ల నిర్మాణము, బ్రిడ్జిల నిర్మాణము, బస్సు షెల్టర్లు, పాఠశాల భవనాలు నిర్మాణాల కోసం రూ.3 కోట్ల 55లక్షల 10వేలతో అభివృద్ధి.
- గ్రామీణ నీటిపారుదల శాఖలో జిల్లా పరిషత్ సాధారణ నిధుల క్రింద కావలి, జలదంకి, కొండాపురం, కలిగిరి, దగదర్తి మండలాలలోని మంచినీటి బోర్లు, పైపులైన్లు, ట్యాంకుల పునః నిర్మాణములకు రూ॥ 88.75 లక్షలతో అభివృద్ధి.
- S.V.S., A.R.W., A.S.C., A.R.W.S., పథకాల ద్వారా రక్షిత మంచినీటి పథకాల ఏర్పాటుకు, రూ॥ 69.70 లక్షలతో అభివృద్ధి.
- విద్యుత్ శాఖలో అయ్యపరెడ్డిపాళెం, కలిగిరి, కొండాపురం, జలదంకి, అన్నగారిపాళెం, మద్దూరుపాడు, ఐతంపాడు, బ్రాహ్మణక్రాకలలో నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణము, సామర్థ్యము పెంపు, ఆధునీకరణ పనులకు రూ॥ 5కోట్ల 55లక్షలతో అభివృద్ధి.
- గృహ నిర్మాణ శాఖలో కావలి, కొండాపురం, జలదంకి మండలాల్లో పక్కా గృహాలు SC లకు 517, ST లకు 165, BC లకు 161, EBC లకు 81, MN లకు 76, నియోజకవర్గాల్లో 1000 పక్కా గృహాలు మంజూరు.
- రహదారులు మరియు భవనాల శాఖ ఆధ్వర్యములో నియోజక వర్గంలోని రోడ్ల మరమ్మత్తులు కొరకు రూ॥ 3కోట్ల 2లక్షలతో అభివృద్ధి.
- రెవిన్యూ శాఖలో కావలి, జలదంకి, కలిగిరి, కొండాపురం, దగదర్తి మండలాలలో 1610 మంది లబ్దిదారులకు 2305.55 ఎకరాల భూముల పంపిణీ.

డా॥ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు
ముఖ్యమంత్రివర్యులు



స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి గారి ఆశయాలతో ఈ ప్రగతి బాటలు
వేయడానికి సహకరించిన నాయకులకు, అధికారులకు,
కార్యకర్తలకు, అభిమానులకు, నియోజకవర్గ ప్రజానీకానికి మరియు
ఒంగోలు పార్లమెంటు ప్రజానీకానికి
ఇవే మా హృదయ పూర్వక
**ప్రథమ సంవత్సర శుభాకాంక్షలు.**
సదా మీ సేవలో...




**మాగుంట పార్వతమ్మ**
శాసనసభ్యురాలు, కావలి

**మాగుంట శ్రీనివాసులురెడ్డి**
ఎం.పి. ఒంగోలు

మెడికల్ ఇంటెన్సివ్ క్యాంపస్ ప్రారంభించిన సంవత్సరంలోనే ఇంటర్ నుండి డైరెక్టుగా అత్యుత్తమ ర్యాంకులు సాధించడమేగాకుండా, మెడికల్ సీట్లు సాధించదగిన ర్యాంకులు 200కు పైగా కైవసం చేసుకోవడం మెడికల్‌లో నారాయణ పురోగతికి నిదర్శనంగా నిలుస్తోంది. అందుకే, నారాయణ కచ్చితంగా మరోసారి మెడికల్ ర్యాంకులు సాధించగలదని విశ్వసిస్తోంది.

# మెడికల్‌లో... పురోగమనమే నేపథ్యంగా!
## మరో ఘనచరిత్రకు ఆవిష్కరణ

### మెడికల్ ఇంటెన్సివ్ క్యాంపస్ అధ్యాపక బృందం



Dr. P. Kodandaramireddy **BOTANY** | S. Yogananda Sarma **BOTANY** | Hemanth Kumar **ZOOLOGY** | Jaya Kumar **ZOOLOGY** | Eswara Kumar **ZOOLOGY**



V. Lakshmaiah **PHYSICS** | D.K. Bose **PHYSICS** | Amarendra Reddy **PHYSICS** | Dr. Subrahmanyam **CHEMISTRY** | A. Mallikkarjuma **CHEMISTRY** | B. Srinivasulu Reddy **CHEMISTRY**

10వ తరగతిలో ప్రతిభకనబరచి, మెడికల్ ఇంటెన్సివ్ క్యాంపస్‌లో చేరగోరు విద్యార్థులను ప్రోత్సహించాలనే సంకల్పంతో ట్యూషన్ ఫీజులో ప్రత్యేక రాయితీలను కల్పిస్తుంది.
*ఈ అవకాశం హాస్టల్ విద్యార్థులకు కూడా వర్తిస్తుంది.

మెడికల్ ఇంటెన్సివ్ క్యాంపస్‌లో చేరగోరు విద్యార్థులకు ట్యూషన్ ఫీజు

| 10th Marks | ఫీజు రాయితీ |
|---|---|
| 360-450 | 1,000/- |
| 451-500 | 2,000/- |
| 501-510 | 3,000/- |
| 511-520 | 4,000/- |
| 521 & above **FREE** | |

ప్రత్యేక ఫీజు రాయితీ **10,000/-**

ఇంటర్ నుండి డైరెక్టుగా ఎంసెట్‌లో 100లోపు ర్యాంకు సాధించిన విద్యార్థులు

Eamcet - Medical 2004



STATE 26 th Rank — A. Ashok Kumar H.T.No. 4205238
STATE 54 th Rank — Ch. Naveen H.T.No. 4205269
STATE 54 th Rank — A. Bharath Kumar H.T.No. 4613628


మెడికల్‌లో సీట్లు సాధించగల ర్యాంకులు **200** కు పైగా (ఆల్ఇండియాలో కలిపి)

నెల్లూరు బై.పి.సి. క్యాంపస్ ప్రగతికి నిదర్శనాలు




1999 STATE 1 rd Rank — M. Rajasekhar Reddy
ALL INDIA LEVEL 2001 AFMC 1 st Rank — Ch. Siva Krishna
1994 STATE 3 rd Rank — C. Himabindu
1996 STATE 7 th Rank — P. Ranjih Kumar
1995 STATE 8 th Rank — N.A. Sai Kiran
1997 STATE 8 th Rank — M. Satish Babu

నెల్లూరు బ్రాంచ్ నుండి ALL INDIA LEVEL



2003 JIPMER 11 th Rank — Ch. Sankeerth

"సాధారణంగా మొదటి ప్రయత్నంలో మెడికల్ విభాగంలో 5% మాత్రమే సీట్లు సాధిస్తారు.
కాని, రాష్ట్ర స్థాయిలో అత్యధికంగా మొదటి ప్రయత్నంలో 34% సీట్లు సాధించి మెడికల్ విభాగంలో నారాయణ అగ్రస్థానంలో నిలిచింది".




పై ఫీజు రాయితీ మా నెల్లూరు బ్రాంచిలో మాత్రమే వర్తించును. వివరములకు బ్రాంచి ప్రిన్సిపల్‌ను సంప్రదించండి.
ఈ అవకాశం వారం రోజులు మాత్రమే

THE NARAYANA GROUP

# నారాయణ
మెడికల్ ఇంటెన్సివ్ క్యాంపస్ - నెల్లూరు

Course Offered | Inter with EAMCET / Inter with All India Medical Exams

హరనాథపురం.
ఫోన్స్ : 2313939, 2331118,
Cell : 98852 87728.




# సంస్మరణ

మాకు అత్యంత ప్రియతములు, మా అభ్యున్నతికి కారకులు
బంధు జనప్రియులు, సమతావాది

## పూండ్ల చెంచురెడ్డి గారు

పరమపదించి 27.5.2005 తేదికి
**పదిహేడు సంవత్సరాలు నిండుతాయి.**
ఈ సందర్భంలో వారిని సంస్మరించుకొంటూ..

భార్య: పూండ్ల కామేశ్వరమ్మ

కుమారులు - కోడళ్లు

డా॥ పూండ్ల శ్రీనివాసులురెడ్డి - పూండ్ల దేవసేన
పూండ్ల వెంకురెడ్డి - పూండ్ల అరుణ

మనుమలు... మనుమరాండ్రు

సరిత, సతీష్, వినీల, షాలిని

Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.